**గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము**
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 17-06-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-06-17 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-06-18 | 2022-06-19 | 2022-06-20 | 2022-06-21 | 2022-06-22 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 45.0 | 26.0 | 12.0 | 10.0 | 12.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.6 | 32.4 | 34.1 | 34.4 | 35.3 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 22.8 | 22.5 | 23.4 | 23.8 | 24.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 88 | 86 | 84 | 82 | 80 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 74 | 72 | 70 | 66 | 64 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 5.0 | 5.0 | 5.0 | 6.0 | 8.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 210 | 220 | 230 | 240 | 240 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 8 | 8 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 32-35 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 22-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం నారు మడులు పోస్తున్న రైతులు కిలో పొడి విత్తనానికి 3 గ్రా. (లేదా) లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజెం కలిపినా ద్రావణంలో విత్తనాన్ని 24 గంటలు నానబెట్టి, 24 గంటలు మండె కట్టి మొలకెత్తిన విత్తనాన్ని నారు మడులలో చల్లుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

నారుమడులు మరియు పిలకదశలో వున్నవరిలో ఆకుముడుత నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రా లీ నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం నారు మడులు పోస్తున్న రైతులు కిలో పొడి విత్తనానికి 3 గ్రా. (లేదా) లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజెం కలిపిన ద్రావణంలో విత్తనాన్ని 24 గంటలు నానబెట్టి, 24 గంటలు మండె కట్టి మొలకెత్తిన విత్తనాన్ని నారు మడులలో చల్లుకోవాలి. • ప్రస్తుతం నారుమడులు మరియు పిలక దశలో వున్న వరి పంటలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • అక్కడక్కడ జూన్ మాసంలో వేరుశనగ విత్తి ప్రస్తుతం బాల్య దశలో వున్న వేరుశనగ పంట గాలులతో కూడిన పొడి వాతావరణ పరిస్థితులకు బెట్ట అధికమై వడలిపోయే అవకాశం ఉన్నందున పంట పరిస్థితిని బట్టి నీటి వసతి వున్న చోట తక్షణ నీటి తడి అందించాలి. |
| చెరుకుగడ | ప్రస్తుత వాతావరణం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనువుగా వుంది. నివారణగా పంటకు దగ్గర దగ్గరగా నీటి తడులు ఇవ్వాలి. చనిపోయిన మొక్కల నుండి మొవ్వును పీకి వేసి వాటిని తగలబెట్టాలి. పీక పురుగుల లార్వాలను నివారించుటకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. /లీ. నీటిని చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. నాటిన 4,6 మరియు 9 వారాలలో మొవ్వంతా బాగా తడిచేల పిచికారి చేయాలి. |

**ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:**

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. పండు ఈగ నివారణగా ఫిరమోన్ ఎరలను (లేక) ఐ.ఐ.హెచ్.ఆర్. ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి (లేక) స్పైనోసాడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాండం మరియు కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

**ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:**

| ఇతరులు (మట్టి/ భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| భూమి తయారీ | ఈ వారం అక్కడక్కడా తేలికపాటి వర్ష సూచన ఉన్నది. ఈ వర్షాలను ఉపయోగించి రైతులు వాలుకు అడ్డంగా లోతు దుక్కులు చేపట్టాలి. దీని వలన భూమి లోపలి పొర పెకిలించబడి వర్షాకాలంలో నీరు బాగా ఇంకి తేమ ఎక్కువ రోజులు నిల్వ వుండే అవకాశం వుంటుంది. పురుగుల గ్రుడ్లు మరియు ఇతర శిలీంధ్రాలు ఎండకు నశించి పంట కాలంలో ఇవి తక్కువగా ఆశించే అవకాశం వుంటుంది. |